

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 3 ఏప్రిల్ 2024 11 పేజీలు


## అత్తింటి వేధింపులు భరించలేక

# కొడుకుతో సహా తల్లి ఆత్మహత్య

- కూతురి మృతి తట్టుకోలేక తల్లి ఆత్మహత్య
- ముగ్గురి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





అత్తింటి వేధింపులు భరించలేక కొడుకుతో సహా తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బోమ్మకల్ గ్రామానికి చెందిన గద్దె వెంకటేశ్వర చారికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. వీరిలో చిన్న అమ్మాయి అయినా ముగ్ధంపురం శ్రీజ(26)ను వరంగల్ చెందిన ముగ్ధంపురం నరేష్‌కి ఇచ్చి మూడు సంవత్సరాల క్రితం వివాహం చేసినారు. వారికి కుమారుడు ఆర్విన్(11నెలల 25 రోజులు) ఉన్నాడు. గత కొద్ది రోజుల నుండి మృతురాలి భర్త నరేష్, అత్త సుజాత, మామ కేశవచారి అదనపు కట్నం కోసం వేధించడం జరుగుతుంది. ఇదే క్రమంలో గత నెల 29వ తేదీన అదనపు కట్నం కోసం మృతురాలిని కొట్టి పుట్టింటికి పంపించారు. త్వరలో జరిగే కుమారుడి పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమం గురించి మంగళవారం ఉదయం భర్తకు ఫోన్ చేయగా భర్త, అత్తమామలు ఫోన్లో తీవ్ర దుర్భాషణ చేస్తూ పుట్టినరోజుకు నీ ఇష్టం వచ్చినట్టు చేసుకోమని అన్నారు. అట్టి మాటలను మానసికంగా కృంగిపోయిన శ్రీజ మంగళవారం రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందును మొదట కొడుకుకు త్రాగించి తర్వాత ఆమె త్రాగి ఆత్మహత్య చేసుకుంది. కుమారుడు ఇంటిలోనే మృతి చెందగా తల్లిని హాస్పిటల్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఇదే సమయంలో ఆసుపత్రిలో కూతురు (మిగతా 2లో)

# నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట ముంచుతారా?



- రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?
- రూ.2 లక్షల రుణమాఫీ ఎప్పుడు అమలు చేస్తారు?
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేదెన్నడు?
- సర్కార్ నిర్లక్ష్యం వల్ల సాగు నీరందక పంటలు ఎండిన రైతులకు సాయం చేయరా
- కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి రైతులకు భరోసా ఇచ్చేందుకే "రైతు దీక్ష"
- కరీంనగర్ 'రైతు దీక్ష'లో ఎంపీ బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు.. వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15 వేలు (మిగతా 2లో)



# వివాదాల ఠాణా..!

- తనిఖీల్లో పట్టుబడ్డ 70 కిలోల గంజాయి మాయం
- గతంలో పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు పరారీ
- సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో బయట పడ్డ భద్రత వైఫల్యం

**సూర్య జగిత్యాల**



జిల్లాలోన్ సారంగాపూర్ పోలీస్ స్టేషన్ వివాదాలకు నిలయంగా మారింది. పోలీసులు స్వాదీనం చేసుకున్న 70 కిలోల గంజాయి పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిలువ ఉంచగా అది మాయమైన విషయం మంగళవారం బయటికి పొక్కింది. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. అయితే పోలీస్ స్టేషన్ ఆవరణలో నిలువ ఉంచిన గంజాయిని దుండగులు ఎత్తుకెళ్లగా పోలీస్ స్టేషన్‌లో భద్రత డొల్లతనం బయటపడింది. గతేడాది పిబ్రవరి లో అంబులెన్స్‌లో తరలిస్తుండగా దాదాపు 70 కిలోల (మిగతా 2లో)



## రామగుండం కమీషనరేట్‌లో

# సైబర్ క్రైమ్ ఠాణా

- ప్రారంభించిన పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**



సైబర్ మోసగాళ్ల చేతుల్లో మోసపోయిన బాధితుల వెసులుబాటు కోసం రామ గుండం కమిష నరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఇక్కడి పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా సీపీ మాట్లా డుతూ పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడంతో పాటు, బాధితు లకు సత్వర సేవలు అందించేందుకు ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభి ంచడం జరిగిందని వివరించారు. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పర్యవేక్షక అధికారిగా ఏసీపీ వెంకటరమణ, ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఒక హెడ్ కానిస్టేబుల్, ఏడుగురు కానిస్టే బుళ్లు ఉంటారని తెలిపారు. ఈ బృందం సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయిన బాధితులకు అండగా నిలిచి సైబర్ క్రైమ్ కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేయడం, నేరస్థులను అరెస్టు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ ఠాణా లో ఒక లక్ష రూపాయల నుండి అంతకన్నా ఎక్కువ మొత్తంలో నష్టపోయిన బాధితులు ఫిర్యా దు చేసేందుకు అవకాశం ఉంటుందని, బాధితులు చేసిన ఫిర్యాదుపై ఎఫ్.ఐ.ఆర్ (మిగతా 2లో)

# గొర్ల కాపరి అనుమానాస్పద మృతి

**సూర్య పెద్దపల్లి రూరల్**



మండలంలోని బొంపెల్లి గ్రామపంచాయితీ అనుబంధ గ్రామం మేరపల్లికి చెందిన గొర్లకాపరి దాడి శ్రీనివాస్ (45) మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. బసంత్‌నగర్ పోలీసుల కథనం మేరకు సోమవారం పొద్దంతా గొర్లను మేపడానికి వెళ్లిన శ్రీనివాస్ రాత్రి ఇంటి వద్ద గొర్ల మంద దగ్గర మంచంపై నిద్రించాడు. మంగళవారం తెల్లవారు జామున కుటుంబ సభ్యులు చూసేసరికి కిందపడి (మిగతా 2లో)

# వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో మరమ్మత్తు పనులు చేయించాలి

- అమ్మ ఆదర్శ పాఠశాల అమలుపై కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష

**సూర్య రాజన్న సిరిసిల్ల**

వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని ఆయా పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ (మిగతా 2లో)



# నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట ముంచుతురా?

**(మొదటి పేజీ తరువాయి)**

ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే 'రైతు దీక్ష' చేపట్టినట్లు చెప్పారు. మంగళవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' చేపట్టారు.. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసింది. కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారని అన్నారు.రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైంది అని ప్రశ్నించారు.వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్.. వెంటనే బోనస్ ప్రకటించండి. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?. అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందిన పంట నీళ్లపాలైంది. సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని అన్నారు. తక్షణమే ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తోంది. రైతులు కష్టాల్లో ఉన్నారు. రూ.10 వేల సాయం సరిపోదు. తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందే నని అన్నారు.అట్లాగే రైతు భరోసా పేరుతో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు చెల్లించాల్సిందే. రైతు కూలీలకు సైతం ఏటా రూ.12 వేల ఇవ్వాల్సిందే. కేంద్రం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయరు%%. పంటల బీమాను అమలు చేయరు.. రైతులెలా బతకాలి.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తక్షణమే వడ్ల కొనుగోలు చేయాల్సిందేనని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి రైతులకు భరోసా కల్పించేందుకే రైతు దీక్ష చేస్తున్నానని అన్నారు.ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వివాదాల రాణా..!

**(మొదటి పేజీ తరువాయి)**

గంజాయిని పట్టుకుని సారంగా పూర్ పోలీస్ స్టేషన్‌లో అదే అంబులెన్స్‌నే ఉంచారు. అంబులెన్స్‌లోనే గంజాయి ఉన్నట్లు గుర్తించిన దుండగులు పోలీసు స్టేషన్ వెనుక వైపు వెళ్లి అంబులెన్స్ అద్దాలు పగులగొట్టి గంజాయిని ఎత్తుకెళ్లారు. అయితే పోలీస్ స్టేషన్ లోపలికి వెళ్ళాలంటే ముందు వైపు ఒక దారి, వెనక వైపు సిబ్బంది క్వార్టర్స్ నుండి మరో దారి ఉంది. అయితే దుండగులు పోలీస్ స్టేషన్ లోకి ప్రవేశించి 70 కిలోల బరువు గల గంజాయి ని పోలీసుల కళ్ళు గప్పి ఎత్తుకెళ్లడం అసాధ్యమని పలువురు చర్చించుకుంటున్నారు. సిబ్బంది "సహాయ సహకారాల" తోనే గంజాయి అపహరించి ఉంటారని భావిస్తున్నారు.

**గతంలో పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు పరారీ**

సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో భద్రత డొల్లతనం గతంలోనూ ఒకసారి బయట పడింది. జగిత్యాల పట్టణానికి చెందిన ఓ వ్యాపారి గత సంవత్సరం కోట్లలో అప్పులు చేసి ఉడాయించగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితున్ని హైదరాబాద్ లో అదుపులోకి తీసుకుని సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో విచారించారు. అయితే సిబ్బంది కళ్ళు గప్పి నిందితుడు పోలీస్ స్టేషన్ నుండి పరారయ్యాడు. అప్పటి డిఎస్పీ ప్రకాష్ గాలింపు చర్యలు చేపట్టి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ రెండు సంఘటనల్లోనూ స్థానిక సిబ్బంది వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు ఇప్పటి వరకు చర్యలు చెపట్టకపోవడం గమనార్హం.

**ధర్యాప్తు చేస్తున్నాం**

**జగిత్యాల డిఎస్పీ రఘు చందర్**

సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో గంజాయి మాయమైన సంఘటనలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టాం. దీనికి బాధ్యులైన వారు ఎంతటి వారైనా చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం.

# వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో మరమ్మత్తు పనులు చేయించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల అమలు, కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములోని సమావేశ మందిరంలో నీటి పారుదల, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ప్యాకేజీ-9 ఈఈలు, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. జిల్లాలో మొత్తం 510 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 309 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల అమలు చేయడం జరిగిందని తెలిపారు. హెచ్ ఎమ్, మహిళా సంఘాలలోని సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ లలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్న చిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించాలని ఆదేశించారు. ఆ కమిటీల ఆధ్వర్యంలో అన్ని మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. జాతీయ బ్యాంక్ లలో ఖాతాలు ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథ్, డీఈఓ రమేష్ కుమార్, పీఆర్ ఈఈ సూర్య ప్రకాష్, డీఆర్డీఓ శేషాద్రి, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రాలుగా...సర్వాయి పాపన్న గుట్టలు

## - బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**సూర్య,సైదాపూర్/హుజురాబాద్.**

చారిత్రక ప్రాధాన్యత కలిగిన సర్దార్ సర్వాయి పాపన్న గుట్టలను రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న 314 వ వర్ధంతిని పురస్కరించుకొని సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట గ్రామంలోని కొమ్ము గుట్టపై ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షులుగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సర్వాయి పాపన్న గుట్టలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు గతంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో



చర్చించి సర్వాయి పాపన్న కట్టడాలను, చరిత్రను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది భావితరాలకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, మాచర్ల ఆంజనేయులు, సమ్మెట సతీష్, మాచర్ల రమేష్ గౌడ్, దేశిని కోటి, బుర్రం ముత్తయ్య గౌడ్, పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారం శ్రీనివాస్, చిగుర్ల గట్టయ్య, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పిల్లలతో మాట్లాడిన మంత్రి చిట్ చాట్**

సైదాపూర్ మండల కేంద్రంలో మంగళవారం బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది ఎలా చదువుతున్నారు పరీక్షలు బాగా రాయాలని వారితో అన్నారు.

**జవానుకు నివాళి**

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సైదాపూర్ మండలం గుడిపాల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ రామకృష్ణ ఇంటికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెళ్లి నివాళులర్పించారు

# జ్యోతిష్మతి కళాశాల విద్యార్థి తల లభ్యం

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం జ్యోతిష్మతి కళాశాల విద్యార్థి తల లభ్యం అయ్యింది. మార్చి 1న అభిలాష్ అనే విద్యార్థి అదృశ్యం అయిన తర్వాత మార్చి 27న తల లేకుండా విద్యార్థి మొండెంతో మృతదేహం వ్యవసాయ బావిలో దొరికింది. మంగళవారం రోజు బావిలో తలను పోలీసులు గుర్తించినారు. బావిలో నీరు ఖాళీ చేయించి తలను పోలీసులు వెలికి తీసినారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం డీఎన్ఏ పరీక్ష నిమిత్తం పంపడం జరిగిందని ఎల్ఎండీ ఎస్సై చేరాలు తెలిపారు.

# గొర్లకాపరి అనుమానాస్పద మృతి

**(మొదటి పేజీ తరువాయి)**

చనిపోయి ఉన్నాడు. తలకు గాయం కావడంతో అనుమానంతో మృతిని భార్య సుజాత పోలీసు లకు పిర్యాదు చేసింది. మృతునికి ఇద్దరు కుమారులు రాజు, సాగర్ లు ఉన్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ ఎస్సై స్వామి తెలిపారు.

# రామగుండం కమీషనరేట్ లో సైబర్ క్రైమ్ రాణా

**(మొదటి పేజీ తరువాయి)**

నమోదు చేస్తామని, లక్ష రూపాయలకంటే తక్కువగా ఉన్న సైబర్ నేరాలపై బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చని సీపీ తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు 1930కి కాల్ చేయడం లేదా సంబంధిత www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సి.రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ ఎం.వెంకటరమణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్తింటి వేధింపులు భరించలేక కొడుకుతో సహా తల్లి ఆత్మహత్య

**(మొదటి పేజీ తరువాయి)**

చావును తట్టుకోలేక వారి తల్లి జయప్రద బాధతో ఇంటికి వెళ్లి అదే పురుగుల క్రిమిసంహారక మందు త్రాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. కుటుంబ సభ్యులు గుర్తించి ఆమెను ఆసుపత్రి తరలించాగా చికిత్స పొందుతు మరణించింది. తన కూతురు, మనువడు, భార్య మృతికి కారణమైన నరేష్, సుజాత, కేశవచారిలపై చర్యలు తీసుకోవాలని వేంకటేశ్వరచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కిరాణా దుకాణాలపై వాణిజ్య పన్నుల శాఖ అధికారుల దాడులు

## - రికార్డుల స్వాధీనం

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పట్టణంలో ని పలు కిరాణా దుకాణాలపై మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఏ రవికుమార్ ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. హుజురాబాద్ ప్రాంతంలో జీరో బిల్లుల వ్యవహారం నడుస్తున్నాయన్న ఫిర్యాదు మేరకు తనిఖీలు చేసినట్లు చేశారు ఈ సందర్భంగా పట్టణంలోని లలితా కిరాణం దుకాణంలో రాందేవ్ దుకాణంలో తనిఖీలు నిర్వహించడమే కాకుండా పలు రికార్డులను వారితో తీసుకెళ్లారు ఈ సందర్భంగా వారు సరుకులను విక్రయ, కొనుగోలుపై బిల్లుల ప్రకారమే చేస్తున్నారా లేదా అని పరిశీలించారు కాగా అధికారులు దాడులు చేస్తున్నారన్న సమాచారం తెలియగానే పలు కిరాణా దుకాణాలు మూసివేశారు మరికొందరు తమ బుక్కులను దాచిపెట్టారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ జి బిక్షపతి అనిల్ కుమార్ పోల్సాని శ్రీనివాసరావు ముత్యం రెడ్డి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతుల సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జి వి రామకృష్ణ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం తీసుకో వాల్సిన చర్యల పైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ,బిఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ ,వొద్నాల రాజు,తిరుపతి, కుల్దీప్ వర్మ,తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దీక్షల పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారు

**- మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఓట్లు దగ్గరకు రాగానే బండి సంజయ్ కి మళ్ళీ దీక్షలు గుర్తుకొచ్చాయి..దీక్షల పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. మంగళవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండి సంజయ్‌కి ఎన్నికలు రాగానే దీక్షలు, మూర్ఛలు, సొమ్మసిల్లి పడిపోడాలు, ప్రజలను రెచ్చగొట్టడాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, బండి సంజయ్ కి వెన్నతో పెట్టిన విద్య లాంటిదే అని అన్నారు.రైతులకు గత పది సంవత్సరాలుగా బిజెపి చేసిందేమీ లేదు పైగా నల్ల చట్టాలు తెచ్చి రైతులను ముంచాలనే ప్రయత్నం బిజెపి చేసింది. ఉత్తర భారత దేశంలో నేటికీ రైతులు ఆందోళనకు దిగుతున్నారని అన్నారు.బండి సంజయ్ ఎన్ని దొంగ దీక్షలు చేసినా కరీంనగర్ లో బీజేపీకి డిపాజిట్ గల్లంతు అవడం ఖాయం.బండి సంజయ్ అసమర్ధ నాయకుడని ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితిలో లేరని మొన్న జరిగిన కరీంనగర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లోనే తేటతెల్లమైందని అన్నారు.కాంగ్రెస్ తో కుమ్మక్కైన నీకు అసెంబ్లీలో ఓటమి తప్పలేదని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలు వేరు కాదు.రేవంత్ రెడ్డి ముసుగులో చంద్రబాబు నాయుడు తెలంగాణలో పరిపాలన చేస్తున్నాడు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీని నడిపిస్తు న్నాడు. రేవంత్ రెడ్డికి చంద్రబాబు నాయుడు మధ్యలో విడదీ యరాని బంధం ఉంది. రేవంత్ రెడ్డికి చంద్రబాబు రాజకీయ గురువు అయితే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బడేబాయ్ అవుతాడు.ఈ ముగ్గురు వ్యక్తులు ఒకే తాను ముక్కలు అని అన్నారు. మొత్తం కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికైనటువంటి నేతల చరిత్రలో అత్యంత పనికిమాలిన ఎంపీ ఎవరు అంటే బండి సంజయ్ మాత్రమే.ఏ ఒక్క రోజు కూడ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం కానీ, ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కానీ ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలలో గాని కేంద్రం నుండి రావలసిన నిధుల విషయంలో కానీ ఎంపి బండి సంజయ్ కు ఎన్నడూ కూడ పార్లమెంట్లో మాట్లాడింది లేదని అన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో బండి సంజయ్ కి డిపాజిట్‌ను గల్లంత చేయాలని ప్రజలు నిర్ణ యంతో ఉన్నారు.మేధావి వర్గానికి సంబం ధించిన వినోద్ కుమార్ ని గెలిపించి పార్లమెం టుకు పంపిస్తే తెలంగాణ మరి ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గం సర్వతో ముఖ అభివృద్ధి చెందుతుందనీ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పోన్నం అనిల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెండ్యాల మహేష్, తూల భాస్కర్ రావు, జయంత్ తదితరాలు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరికలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ గన్నేరువరం మండల అధ్యక్షులు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సమక్షంలో గన్నేరువరం మండలం నుండి పలువురు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ ప్రభారీ మూగ జయశ్రీ,, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,మండల నాయకులు పాల్గొన్నారు, చేరినవారిలో హన్మాజీపల్లి మాజీ ఉపసర్పంచ్ బందెల మల్లేశం, మాజీ వార్డు మెంబర్ సుంకరి శ్రీనివాస్, పురుషోత్తం పృథ్వీ రాజ్,అమ్మిగల్ల సతీష్, అమ్మిగల్ల రాజు, కొర్రీ రాయమల్లు, అమ్మిగల్ల బాబు,అమ్మిగల్ల రాము, దురుముట్ల అజయ్, అమ్మిగల్ల పవన్, వంగ సంపత్,వీరగోని రాజయ్య, బందేల రమేష్ తదితరులు ఉన్నారు.

## శ్రమ దోపిడీకి గురవుతున్న ఉపాధిహామీ కూలీలకు రేట్లు పెంచాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**సూర్య తిమ్మాపూర్**



ఉపాధిహామీ కూలీలు సరైన వేతనం రాక శ్రమ దోపిడీకి గురవుతున్నారని కూలీ రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ గ్రామంలో ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధిహామీ పనులు విస్తృతంగా జరుగుతున్న సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో కూలీలకు మంచినీటి సౌకర్యం,నీడ సౌకర్యం కల్పించడంతో పాటు,ఓ ఆర్ ఏస్ ప్యాకేట్స్ పంపిణీ చేయాలని అన్నారు.అలాగే కూలీల పనుల సమయాన్ని 7 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగించాలని ఎక్కువ సమయం వరకు చేయించడం వల్ల ఎండ దెబ్బ కొట్టి కూలీలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి,డి ఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గంగిపెల్లిశంకర్,నాయకులు బండమీది మల్లారెడ్డి, కవ్వంపల్లి అంజయ్య, రాజవ్వ, లచ్చవ్వ, మాధవి, శైలజ, శోభారాణి, మల్లక్క, రజని తదితరులు పాల్గొన్నారు.

## మేముసైతం ఫౌండేషన్ ద్వారా చలివేంద్రం ఏర్పాటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో వేసవికాలం సందర్భంగా ప్ కరీంనగర్ కోతి రాంపూర్ లో మేముసైతం ఫౌండేషన్ ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందనీ ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వప్న శ్రీనివాస్ తెలిపారు. ఎండాకాలంలో రోడ్డు మీద వెళ్లే బాటసారులకు వారి యొక్క దాహాన్ని తీర్చే ఉద్దేశంతో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ చలివేంద్రం ఎండాకాలం అయిపోయే వరకు కొనసాగించడం జరుగుతుందనీ ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వప్న అన్నారు. ప్రజలు ఎండ కాలంలో బయటకు రాకుండా ఉండి అవసరమైతేనే బయటకి రావాలి వచ్చినా కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ రూప అనురోప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉత్సాహానికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ 'సమ్మోహనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సంస్కృతి సాంప్రదాయాలకు భారత దేశం ఆదర్శం అని, విద్యార్థులు సమాజంలో ప్రతిఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటించి ఆదర్శవంతంగా ఉండాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక రేకుర్తిలోని శుభమ్ గార్డెన్స్లో ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ 'సమ్మోహనం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంప్రదాయ బద్ధంగా వేదమంత్రోచ్చారణల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలలో పట్టు సాధించి ఉండాలని, సమాజంలో అగ్రగామిగా కొనసాగించాలని, ప్రతి విద్యార్థి బాల్యదశ నుండే మేథాశక్తిని పెంపొందించుకొని విషయాలలో నిమగ్నమై ఇతరులతో పోటిపడి వారిలో ఉన్నటువంటి పోటీతత్వంతో పోల్చుకొని ఆదర్శవంతంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి 'గణపతి, గులాబి శరార, అమ్మ నాన్న ప్రాముఖ్యత , హైద్రాబాద్ రజాకర్ బానిసత్వం నుండి విముక్తి', నృత్యాలు చాలా ఆకర్షణీయంగా నిల్చాయి. అదేవిధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు పరీక్షలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన యువకుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో మధురవ్వ అనే పెషేంట్ కి అత్యవసరంగా బి నెగిటివ్ రక్తం అవసరం కాగ బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండలం సోషల్ మీడియా ఇంచార్జి యువ నాయకులు సాయికృష్ణ యాదవ్ సకాలంలో రక్తం ఇవ్వడం జరిగింది.ఇలా ఇవ్వడం ఇది 8వ సారి అని అన్నారు.రక్తదానం చేద్దాం విలువైన ప్రాణాల్ని కాపాడుదాం అని అన్నారు.

## వార్షిక పరీక్ష పత్రాల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



2023-24 విద్యా సంవత్సరానికి గాను ఈనెల 8 నుండి 19వ తేదీ వరకు జరిగే వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలను మంగళవారం హుజురాబాద్ ఎమ్మార్సీ నుండి విద్యాశాఖ అధికారులు పంపిణీ చేశారు. డిసిఈబి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్ష పత్రాలు ఎమ్మార్సీ భవనానికి చేరడంతో వాటిని హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు పంపించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాటిని తమ పాఠశాలలో భద్రపరిచారు. ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఉదయం మాత్రమే పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిందని హుజురాబాద్ ఎంఈఓ కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. ఈ పంపిణీ సీఆర్పీలు గుండా రాజిరెడ్డి, రంగు దామోదరచారి, రవిబాబు, అమరేందర్ గౌడ్, సుధామన్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ లో సీట్

**సూర్య గన్నేరువరం**





గన్నేరువరం మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ లో ఇద్దరు సీట్ సాధించారు. బుర మణిహర్ష గడ్డం ఆరుషి రెడ్డి గత జనవరి 20న జరిగిన ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో విజ్ఞాన్ పాఠశాలలో నుండి వీరు ఉత్తీర్ణులై సీటు సాధించడం చాలా అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్, ప్రిన్సిపాల్ భాను చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు తల్లిదండ్రులు కూడా అభినందించారు.

## నిరుపేద యువతి పెళ్లికి ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన పద్మ శాలి నిరుపేద కుటుంబానికి చెందిన సాంబారి మంజుల భర్త కరోనా తో ఇటీవల మృతి చెందాడు.మంజుల కూతురు కావ్య వివాహం నిశ్చయం కాగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో వివేకానంద యూత్ క్లబ్ వారు అండగా నిలిచారు. కావ్య వివాహానికి ఆర్థిక సహాయం అందించారు. మానవతా దృక్పథంతో ఇంకా ఎవరైనా సహాయం చేయదలచిన వారు ఈ క్రింది నం ,కు 9505927740 పంపగలరని క్లబ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దండే శ్రీనివాస్, మంచాల మోహన్, తెలుకుంట సత్యం, వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి దుర్మరణం





**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ మండలం మోతె చెరువులో ఈతకు వెళ్లి విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. 7గురు విద్యార్థులు ఈతకు వెళ్లగా అందులో జగిత్యాల పట్టణం నాగేంద్రనగర్‌కు చెందిన ఉమా మహేశ్ (16) నీటిలో మునిగి మృతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మత్స్యకారులతో మృత దేహాన్ని బయటకు తీసారు. ఈతకు వెళ్లిన విద్యార్థి నీట మునిగి మృతి చెందడంతో పట్టణంలో విశాధ చాయలు అలుముకున్నాయి.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 3 ఏప్రిల్ 2024




# యువతను విస్మరించిన బీజేపీ నీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

**- గంజాయి భూతాన్ని విద్యార్థులు తరిమికొట్టాలి**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**సూర్య- కోరుట్ల**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా విద్యార్థి, యువతను విస్మరించారని ఎన్నికల హామీ అయిన సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానం తెచ్చారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా విద్యార్థి, యువత సిద్ధం కావాలని, డ్రగ్స్, గంజాయి విద్యార్థుల, యువకుల జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నాయని, డ్రగ్స్,గంజాయి భూతాన్ని తరిమికొట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు సమీర్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మర్చాయని, ప్రస్తుత విద్యాసంవత్సరం పూర్తి కాకముందే వచ్చే విద్యా సంవత్సరం సంబంధించి అడ్మిషన్లు, ప్రచారం నిర్వహిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, అధికారుల అండదండలతోనే ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లు ప్రచారం చేస్తూ వేలాది రూపాయల అడ్మిషన్ ఫీజులు, లక్షల



రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయని అధికారులు ముందస్తు అడ్మిషన్ల ప్రచారాల హోర్డింగ్స్ నీ తొలగించాలని , జగిత్యాల జిల్లాలో డ్రగ్స్, గంజాయి ఇష్టాను సారంగా అంగట్లో సరుకులాగా దొరుకుతున్నా యని, పిల్లలు తినే కిరాణా , బేకరీ ఆహార వస్తువులలో డ్రగ్స్ గంజాయిని కలుపుతూ వాటికి విద్యార్థులు మత్తుకు బానిస అయ్యేలా చేస్తూ డ్రగ్స్, గంజాయి మాఫియా విద్యార్థి యువత జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నారని డ్రగ్స్, గంజాయి సరఫరా చేసే వారి పై పిడి యాక్ట్ లు పెట్టాలని, ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి సరఫరా పై నిఘా ఏర్పాటు చేసి ఆ భూతాన్ని తరమాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ విద్యార్థి,యువత బిజెపి ని ఓడించడానికి సన్నద్ధం కావాలని, తెలంగాణ విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ కి కేటాయించాల్సిన విద్యాసంస్థలను కేటాయించకుండా, మోడీ పదేళ్ల అధికారంలో తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహ రించారని, మోడీ ఎన్నికల హామీ అయిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ యువతను ఓట్ల కోసం రెచ్చగొట్టి రాజకీయపబ్బం గడిపారని, మోడీ ప్రభుత్వం విద్యా కాషాయికరణ, ప్రైవేటీకరణ, కార్పొరే టీకరణ చేస్తూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుం దని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయకపోతే విద్యావ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉందని, తెలంగాణ బిజెపి ఎంపీలు ఒక్కనాడు కూడా తెలంగాణ విద్యార్థి,యువత హక్కుల కోసం పార్లమెంట్లో గొంతు ఎత్తలేదని, నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్ కేంద్రం నుండి విద్యార్థి, యువకుల తీసుకు వచ్చింది ఏమీ లేదని కానీ గల్లిల్లో మతాల పేరిట మాట్లాడి రెచ్చగొట్టి రాజకీయంగా విద్యార్థి ,యువకులను వాడుకొని గెలిచి మళ్ళీ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు, తెలంగాణ విభజన హామీలపై పార్లమెంట్ లో ఎందుకు మాట్లాడలేదని నిలదీయాలని, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి హటావో- దేశ్ కి బచావో అనే నినాదంతో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి విద్యార్థి లోకం సన్నద్ధం కావాలని మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అక్రమ్, జిల్లా ఆఫీస్ బేరర్స్ శివ సాయి రెడ్డి, రాహుల్, నాగరాజు, ఎండి గని మణింద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి నంది ప్రతిభా పురస్కారం అందుకున్న ఉపాధ్యాయురాలు

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పరిధిలోని తుంగూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న మారపెల్లి శ్రావణి రాష్ట్ర స్థాయి నంది ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఆమె విద్యార్థుల ప్రగతితో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పేద బాల బాలికల, మహిళల విద్య, ఆరోగ్యం కోసం వివిధ వినూత్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. శిఖర ఆర్ట్స్ సౌజన్యం తో వివిధ రంగాలలో కృషి చేస్తున్న ఆదర్శ ప్రతిభమూర్తులందరికి సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర



భారతిలో నిర్వహించిన కార్యక్ర మంలో నంది ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో వక్తలు మాట్లాడుతూ శ్రావణి నిర్వహిస్తున్న బాల బాలికల, మహిళల వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణ, మానసిక శారీరక వికాసాలకై చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముఖ్యంగా మహిళల ఋతు సంబంధిత అంశా లపై అనేక కార్యక్ర మాలు నిర్వహిస్తూ స్వచ్ఛంద సంస్థల సహకా రంతో శానిటరీ నాప్కిన్స్, ప్రైమరీ నీడ్స్ వితరణ చేస్తూ మహిళలను ఆరోగ్యం పట్ల జాగృతం చేయడం అనిర్వచ నీయమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ఉప్పులేటి నరేష్, సినీ రంగంలో ప్రముఖులు అల్లాణి శ్రీధర్,భారవి, అశోక్ కుమార్, మౌనశ్రీ మల్లిక్, ప్రేమ్ రాజ్, ఆనంద చక్రపాణి, అక్షర కుమార్, పురస్కార గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారి రాజేందర్ కు ఘనంగా వీడ్కోలు

**సూర్య జగిత్యాల టౌన్**



రెవెన్యూ శాఖలో నిజామాబాద్ జిల్లా డివిజనల్ పరిపాలన అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన మాదేశి రాజేందర్ ను ఉద్యోగులతో పాటు కుటుంబ సభ్యులు మంగళవారం జగిత్యాలలో ఘనంగా సన్మానించారు.జగిత్యాలతో రాజేందర్ కు ఉద్యోగ పరంగా, కుటుంబ పరంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మార్చి 30 న రాజేందర్ పదవీ విరమణ పొందగా జగిత్యాలలో మంగళవారం రాజేందర్ - సరస్వతి దంపతులను ఉద్యోగులు, కుటుంబ సభ్యులు శాలువాలు, పులమాలలతో సన్మానించారు. రాజేందర్ ఉద్యోగంలో చేరినప్పటినుండి అంకితభావంతో విధులు నిర్వర్తించి, పై అధికారుల ప్రశంశలు పొందారని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యోగులు, కుటుంబ సభ్యులు సమీరా, అమర్, మాదేశి శిరీషా,అశోక్, మురళి, మహేందర్, కేశవ్, మాదేశి శశికళ,,ఆరాధ్య, శ్రీ మహాలక్ష్మీ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా

**- కూరగాయలు విక్రయించాలి**

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**

**సూర్య జగిత్యాల**

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూరగాయలు విక్రయించాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో గల ప్రధాన కూరగాయల మార్కెట్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూరగాయలు విక్రయదారులతో మాట్లాడి మార్కెట్ లో సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు, రోడ్డుపై ఎలాంటి సామాన్లు పెట్టి విక్రయించరాదని ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని దుకాణ యజమానులన కోరారు.



# సర్దార్ సర్వాయి పాపన్న కు ఘన నివాళి

**సూర్య -కోరుట్ల**



సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలం లోని సంఘం గ్రామంలో ఆయన చిత్రపటానికి గౌడ సంఘం ఆధ్వర్యం లో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ముంజ రాములు గౌడ్ ,సుదవేణి భూమయ్య గౌడ్ ,వల్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ ,పోతుగంటి లక్ష్మీనారాయణ గౌడ్, పోతుగంటి పెద్ద లింగం గౌడ్, రంగు గణేష్ గౌడ్, బత్తిని బాలయ్య గౌడ్ ,ఇల్లందుల హాద్రి గౌడ్ ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గుల్లకోట గ్రామంలో సర్దార్ సర్వా యి పాపన్న గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 314 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వారు మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న మొట్టమొదటి బహుజన వీరుడు. నాటి పాలకుల నిరంకుశపాలనపై యుద్ధం చేసిన యోధుడు. రాచరికపు దోపిడీని వ్యతిరేకించిన ధీశాలి..’ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన వేడుకల్లో వారు మాట్లాడారు. పాపన్న గొప్పతనాన్ని చాటి చెప్పారు. కార్యక్రమంలోఉపాధ్యక్షులు బిసగోనిఅంజి,సభ్యులు పొన్నం వెంకటేష్,గొల్లపెల్లి అంజి,మాజి గౌడ సంఘం అధ్యక్షుడు బిసగోనీ సత్యంగోనె పరమేశ్ , బిసగోని,తిరుపతి బుర్ర తిరుపతిగౌడ ఐక్య వేదిక మండల కార్యదర్శి గుండ గంగయ్యగోనె మల్లేశంబుర్ర,సాయికుమార్,బూసారపు నాగరాజు గొల్ల పెల్లి వేణు మాధవ్, అమరగొంద శ్రీనివాస్ మడ్డిజలంధర్, అభిమానులుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

# అడ్వాంట మొక్కజొన్న పంటతో రైతులకు అధిక దిగుబడి

**- జిల్లా సేల్స్ ఆఫీసర్ ముత్యాల ప్రణీత్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



అడ్వాంట కంపెనీ మొక్కజొన్న పంటతో రైతులకు అధిక దిగుబడి వస్తుందని జిల్లా సేల్స్ ఆఫీసర్ ముత్యాల ప్రణీత్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో రైతు కోల రాజం మొక్కజొన్న పంట సాగు చేయగా అధిక దిగుబడి వచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. అడ్వాంట కంపెనీ అందిస్తున్న పీఏసీ 741 రకం తో వేసంగిలో ఎకరానికి 45 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అన్నారు. ఖరీఫ్ లో పిఎసి 751 వెరైటీ విత్తనం అధిక దిగుబడులను వస్తుందని అన్నారు. ఈ కంపెనీ అందించే వెరైటీకి నెలరోజులపాటు కత్తెర పురుగును , ఇతర రకాల వైరస్లను తట్టుకునే శక్తి ఉందని అన్నారు. ఒక మొక్కజొన్న కంకి 18 నుంచి 22 వరసల గింజలను వస్తుందని అన్నారు. అనంతరం రైతు కోలా రాజం, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నిర్వాహకుడు నలవాల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఖరీఫ్ సీజన్లో ఎకరానికి 25 కింటాలు నుంచి 35 కింటల్లా దాకా దిగుబడి తీసిన రైతులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కేశవా రెడ్డి, సురేష్, రైతు నాయకులు నలువాల తిరుపతి తదితరులు ఉన్నారు.

# భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలి

**- రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు**

**సూర్య, సెంటినరీకాలనీ**

భూసార పరీక్షలకు అనుగుణంగా రైతులు ఎరువులు వాడాలని శాస్త్రవేత్తలు రైతు నేస్తం లో వివరించారు. కమాన్పుర్ మండలం గుండారం రైతు వేదికలో శాస్త్రవేత్తల బృందం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కార్యక్రమం చేపడుతుంది అందులో భాగంగా మంగళవారం గుండారం రైతు వేదిక పరిధిలో గల వివిధ గ్రామాలకు చెందిన రైతులు డీలర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారు లులతో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . గుండారం రైతు వేదిక నందు వీడియో



కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రైతులకు సమగ్ర వ్యవసాయం - శిక్షణ కార్యక్రమం, వేసవి కాలంలో దోసకాయ పంట సాగు వివరాలు, ముఖ్యమైన శాస్త్రవేత్తల బృందంతో చర్చ గోష్ఠి, రైతులు తమ పంట పొలాల్లో అధికమవుతాదిలో ఎరువులు వాడకం తగ్గించి భూసార పరీక్షకు అనుగుణంగా సూచించిన మోతాదు లో ఎరువులు వాడకంను పాటిస్తే పంటకు పెట్టే ఖర్చు తగ్గుతుందని రైతులు ఈ విధంగా ఆలోచించాలని కోరారు. నేలలో కార్బన్ శాతం ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తుందని దీనికి కారణం రైతులు పాటిస్తున్న పంట వ్యర్థాలు కాల్చివేత అని ఈ పనిని సాధ్యమైనంత వరకు రైతులు తగ్గించుకొని పంట వ్యర్థాలను భూమిలో కలియదన్నేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా జనము జీలుగా లాంటి పచ్చి రొట్టె ఆవులకు సంబంధించిన పంటలను వేసుకుంటూ వాటిని కూడా భూమిలో కలియ దనితే కర్బన శాతం పెరిగి నేల యొక్క ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.నేల యొక్క పరిరక్షణ మానవుల ఆరోగ్యం మీద ఏ విధంగా ప్రభావితం చేస్తుందో రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ బండి ప్రమోద్ కుమార్, రామగిరి వ్యవసాయ అధికారి భూక్య మోహన్, మంథని పరిధిలోని సమస్త వ్యవసాయ విస్తరణ అధికారులు, మంథని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్, మురళి, మధుకర్, ముత్తారం మండల వ్యవసాయ విస్తరణ అధికారులు హారిక,శ్రీలేఖ,సాగర్, రామగిరి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, అరవింద్, మౌనిక, వ్యవసాయ అధికారులు, రామగిరి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష,సురేష్ నాయక్, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం కడుతున్న కొంద్ర వెంకన్న

**- ఈ నెల 5న ఉగాది పురస్కారం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రముఖ ఒగ్గు కళాకారుడు, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత కొంద్ర వెంకన్న ఈ నెల 5న ఉగాది పురస్కారం అందుకోనున్నాడు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంద్ర వెంకన్నకు అరుదైన గౌరవం దక్కింది ఆయన 101 దీపాల సత్యాన్న భువన ప్రదర్శన ఇచ్చి తన ప్రతిభను కనబరిచారు. అలాగే తానా అమెరికాలో నిర్వహించిన ప్రదర్శన సైతం వెళ్ళాడు. పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ పులిపాక దేవా ఆధ్వర్యంలో నిర్వహించే ఉగాది పురస్కారాలు అందుకోనున్నాడు. ఆయనకు అవార్డు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం లోని మొట్లపల్లి గ్రామంలో మంగళవారం పోచమ్మ బోనాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించా రు. డప్పు చప్పుల్లతో మహిళలు నెత్తిన బోనాలతో, శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు mkk సమర్పించారు. కల్లు, గుడాలు, బెల్లం పానకం, పసుపు కుంకుమలు, గాజులు, చీరజాకెటు, ఓడిబియ్యం పోశారు. సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, అష్టశ్వర్యాలు ప్రసాదించాలని, పిల్ల పాపలు, పాడిపంటలు, గొడ్డు గోదా చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఓ.సి.పి-2 ఉద్యోగులను అభినందించిన జీఎం



**సూర్య, సెంటినరీ కాలనీ**

2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు గాను ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-2 ఉద్యోగులకు ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అభినందనలు తెలియజేశారు. మంగళవారం రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-2 ఉపరితల గని ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు పాల్గొని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో భాగస్వాములై అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు గాను అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో, సమిష్టి కృషితో సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కుర్మా రాజేందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ జీ.శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.నాగరాజు, మేనేజర్ కె.వి.రామారావు, ఫిట్ సెక్రటరీలు మనోహర్ ,వెంకటస్వామి తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు భోజనం ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి లోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో ఆధ్వర్యంలో వికలాంగులకు భోజనం ఏర్పాటు చేశారు. కమాన్ పూర్ ఎల్లమ్మ బోనాల శుభ సందర్భంగా మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యం లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో భోజనం మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం హెల్పింగ్ హ్యాండ్స్ మహిళా అధ్యక్షురాలు నారగోని సరిత ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎల్లమ్మ బోనాల సంతోష సమయంలో తమతో పాటు నలుగురికి సంతోషాన్ని అందిస్తూ తమ వంతు సాయంగా నిలిచి ఈ కార్యక్రమానికి సహాయాన్ని అందించిన ఆసం శ్రీకాంత్ ,మెడగోని విజయ్, నారగోని సరిత ,మల్యాల విజయ్, గీసగొని శ్రీనివాస్, చెన్నురి అభిలాష్ , ఇనగంటి రోహిత్ రావు లకు హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న లాగా కావాలి

**-రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న లాగా కావాలని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రామగిరి మండలం కలవచర్ల ఎల్లమ్మ తల్లి గుడి వద్ద గ్రామ గౌడ్ సంఘం సభ్యులతో కలిసి బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న లాగా కావాలని అన్నారు. తొలి తెలుగు బహుజన చక్రవర్తి ఢిల్లీ సుల్తాన్ లను తరిమి కొట్టిన ధైర్యశాలి అని, మొగలాయిూ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం, పీడిత బహుజన వర్గాల పోరాట గౌడ్ కులంలో పుట్టి 12 మంది తో మొదలై 12 వేల మంది సైన్యంతో గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసి మొదటి బహుజన యోధుడు అన్ని కొనియాడారు. జిల్లా అధ్యక్షుడు పల్లెర్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి మల్లయ్య గౌడ్, మల్యాల మోహన్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ కొలిపాక సత్తయ్య, కేక్కర్ల స్వరూపగౌడ్, నెరేళ్ల రవిగౌడ్, అనిల్‌గౌడ్, రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- ఎంపీపీ బండారి స్రవంతి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఎంపీపీ బండారి స్రవంతి అన్నారు. పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు అలాగే ఉన్నాయని అధికారులు చొరవ చూపి పూర్తి చేయాలని అన్నారు. పంటలు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో బావుల వద్ద మోటార్ల కరెంటుకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. పెండింగ్లో ఉన్న సీసీ రోడ్ల పనులు పూర్తి చేయాలని సూచించారు. వరి మొక్కజొన్న పంటలు పొట్ట దశలో ఉన్నందున కాలువల ద్వారా ఇంకా రెండు నుండి మూడు వారబందీల నీటిని వదిలి పెట్టాలని ఇరిగేషన్ అధికారులను వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, ఎంపీటీసీ పందిళ్ళ లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఏవో అలివేణి ,ఏపీవో రమేష్ బాబు ,సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్ , సూపరింటెండెంట్ రామ్మోహన్, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిఖర ఆర్ట్స్ నంది అవార్డు స్వీకరించిన వికాస్ నాగండ్ల

**- రవీంద్ర భారతిలో ప్రశంసలతో మారుమోగిన రామగుండం ఎడ్యుకేషనిస్ట్ పేరు**

**- విద్యా సేవకుడిగా, సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవికుమార్**

**- విద్యపై మమకారానికి నిదర్శనమే పురస్కారం అందుకోవడం**

**- దైవజ్ఞ శర్మ సరస్వతీ మాత ఉపాసకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



శిఖర ఆర్ట్స్ నంది అవార్డును వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ నాగండ్ల రవి కుమార్ అందుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో బంగారు నంది అవార్డును రవికుమార్ విశిష్ట అతిథి దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ రవీంద్ర భారతిలో రామగుండం ఎడ్యుకేషనిస్ట్ రవికుమార్ పేరు ప్రశంసలతో మారుమోగడం సంతోషకరమైన విషయమని కొనియాడారు. విద్యా సేవకుడిగా, సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవికుమార్ బంగారు నంది ప్రతిభా పురస్కార్ అవార్డుకు పూర్తి అర్హులు అని ప్రశంసించారు. విద్యపై మమకారానికి నిదర్శనమే పురస్కారం అందుకోవడం అని స్పష్టం చేశారు. నిత్యం పేద విద్యార్థుల కోసం ఆలోచన చేసే సాధారణ కుటుంబం నుండి ఈ స్థాయికి ఎదిగిన విద్యావేత్త రవికుమార్ తెలంగాణ జాతి గర్వించదగిన ఆణిముత్యం అని అన్నారు. చదువు సంస్కారం తో పాటు భవిష్యత్తును నిర్మిస్తుంది అని గట్టిగా నమ్మిన వ్యక్తి రవికుమార్ అని అభినందించారు. సేవలను గుర్తించి అవార్డులను, పురస్కారాలను అందిస్తున్న శిఖర ఆర్ట్స్ కార్యక్రమ డైరెక్టర్ ఉప్పులేటి నరేష్ సేవలు ప్రశంసనీయమని తెలిపారు. జాతికి అంకితమైన సేవకులను ఘనంగా పురస్కరించుకోవడం శుభ పరిణామం అని, సమాజ పౌరుల యొక్క బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, జేకే భారవి (ప్రముఖ కథా రచయిత సినీ దర్శకులు), మౌనశ్రీ మల్లిక్ (ప్రముఖ సినీ కథా రచయిత), భవాని రెడ్డి, కిరణ్ కుమార్, సుజాత, చక్రపాణి, శిఖర ఆర్ట్స్ సభ్యులు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధికార "ఇంటర్నల్ వే"లతో ప్రజలు ఇబ్బందులు

**- పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు**

**సూర్య, హుజురాబాద్**

రోడ్డు డివైడర్ల మధ్య అనధికారికంగా ఏర్పాటు చేసిన " ఇంటర్నల్ వే " లతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు హఠాత్తుగా ఇంటర్నల్ వే నుండి వాహనాలు, ప్రజలు దాటుతుండడంతో రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ప్రజల అవసరాల కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రోడ్లను వేసి వాటి మధ్య డివైడర్లను ఏర్పాటు చేస్తుంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరగకపో వడం, ఎటువైపు వెళ్లే వాహనాలు అటువైపే సులభంగా వెళ్లడం జరుగుతుంది. ఎదురుగా వాహనాలు వచ్చేది ఉండదు కాబట్టి వాహన దారులు ఎలాంటి ప్రమాదాలు జరగవనే ధీమాతో, ధైర్యంగా తమ గమ్యాలకు చేరుకోవచ్చు. రోడ్ల మధ్య డివైడర్లు ఏర్పాటు చేయడం వల్ల ఒకవైపు నుంచి మరొకవైపుకు వెళ్లడానికి " ఇంటర్నల్ వే " లు అధికారులు ఏర్పాటు చేస్తారు. అందుకే



వాహనదారులు ఒకవైపు నుండి మరొకవైపుకు వెళ్లాలంటే కొంత దూరం వెళ్లి యు టర్న్ చేసుకోవాల్సి ఉంటుంది. రోడ్డు ప్రమాదాలను ఇలా అడ్డుకట్ట వేయవచ్చని అధికారుల భావన. కానీ కొన్ని ప్రాంతాల్లో నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిన ఇంటర్నల్ వే తో పాటు కొంతమంది వ్యక్తులు బలవంతంగా తమకు అనుకూలంగా ఉండడం కోసం డివైడర్ల మధ్య అనధికారికంగా తోవకు ఏర్పాటు చేస్తున్నారు. హుజురాబాద్ బస్టాండ్ ఎదురుగా అధికారులు ఏర్పాటు చేసిన తోవకు బదులుగా మరొక తోవను కూడా కొంత మంది వ్యక్తులు చేసుకున్నారు. దీంతో హఠాత్తుగా ప్రజలు వాహనాలు ఒకవైపు నుండి మరొకవైపుకు రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీకొనే అవకాశం ఉంది. అనధికార తోవల వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. అనధికార తోవలపై హుజురాబాద్ మున్సిపల్ అధికారులకు పలువురు ఫిర్యాదులు కూడా చేశారు. బస్టాండ్ వద్ద కాకుండా జమ్మి కుంట రోడ్ లోని హుజురాబాద్ నుండి జమ్మి కుంట వరకు పలు గ్రామాల్లో అనధికార ఇంట ర్నల్ వే లు ప్రజలే చేసుకున్నారు. కొంతమంది తమ హోదాతో వీటిని అధికారులు మూసి వేయ కుండా అడ్డుకుం టున్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు హుజురాబాద్ ప్రాంతంలో రోడ్డుపై ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్య సాంకేతికంగా అధికారులు ఏర్పాటు చేసిన " ఇంటర్నల్ వే " లకు బదులుగా వాటిని ముగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న కు నివాళులు అర్పించిన బీసీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి దోగ్గలి శ్రీధర్ లు పాల్గొని నివాళులు అర్పించారు. జ్యోతి నగర్ లోనిబీసీ సంక్షేమ సంఘం కార్యాలయం లో నిర్వహిం చిన సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ నాయకులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీ యమని అన్నరు పాపన్న పోరాట స్ఫూర్తిని కొనియాడారు. 17వ శతాబ్దంలో బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రజలపై జరిగే అనిచేత కు,దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు అని అన్నారు. పాపన్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత కాలంలో జరుగుతున్న దోపిడీ , అవినీతిపై రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయస్థాయి టాలెంట్ టెస్టులో కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం

**సూర్య,రాయికల్**



ఢిల్లీ సంస్థ వారిచే నిర్వహించిన జాతీయస్థాయిలో నిర్వ హించిన ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలలో రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రభం జనం సృష్టించారు. గత జనవరి మాసంలో ఢిల్లీ సంస్థ వారిచే నిర్వహించిన జాతీయస్థాయి టాలెంట్ పరీక్షల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు కే. వైసిక 3వ తరగతి రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి, కలిసా హబ్జా 4వ తరగతి రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి, కే.శ్రీకృతి 4వ తరగతి రాష్ట్రస్థాయి రెండో బహుమతి, జె.రుద్వేద్ 5వ తరగతి రాష్ట్రస్థాయి మొదటి బహుమతి, ఎన్ అగస్త్య 6వ తరగతి స్టేట్ లెవెల్ మొదటి బహుమతి,ఆర్విన్ 7వ తరగతి స్టేట్ లెవెల్ రెండో బహుమతి,ఎం. ప్రణయశ్రీ 8వ తరగతి స్టేట్ లెవెల్ మొదటి ర్యాంకు సాధించడం జరిగింది. ఈ విద్యార్థులకు ఈనెల 3న హైదరాబాద్ హరిహర కళాభవన్ లో ప్రముఖుల చే బహుమతి ప్రధానోత్సవం కలదని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాలలో డైరెక్టర్ జె తిరుపతిరావు,ప్రిన్సిపాల్ జె వేణుగోపాల్ రావు ఉపాధ్యాయులు అభినందించారు.

## మల్యాల ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాసం

**సూర్య మల్యాల**



మల్యాల ఎంపీపీ మిట్టపల్లి విమలపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది మండలంలో 14 మంది ఎంపీటీసీ ఉండగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 9 మంది అవిశ్వాసానికి మద్దతు తెలిపారు దీంతో ఎంపీపీ పై ఎంపీటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్టు ఆర్డిఓ మధుసూదన్ తెలిపారు ఈ అవిశ్వాసం తీర్మానంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ఆర్ ఐ తిరుపతి ఎస్సై 2 కుమారస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ సాయిద పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను మంగళ వారం హుజురాబాద్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు సైదాపూర్ రోడ్ లోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజలలో చైతన్యాన్ని నింపి అప్పటి ప్రభువులపై పోరాటం చేశాడని అన్నారు. సమాజంలో అన్యాయాన్ని ఎదిరించాలని నాటి ప్రజలకు వివరించారని అన్నారు. పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ఆయన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజాల రామ్ శంకర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కమలాకర్ గౌడ్, కెక్కర్ల సారయ్య, చింత శ్రీనివాస్, భీమగోని సురేష్, సదానందం, తిరుపతి, దాసరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలో బీజేపీ ప్రజా మేనిఫెస్టో

**- ప్రజల నుండే నేరుగా అభిప్రాయాలను సేకరించి మేనిఫెస్టో రూపొందిస్తున్నాం**

**- బీజేపీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమాజంలోని అన్ని వర్గాల ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించి అతి త్వరలో బీజేపీ పక్షాన ప్రజా మేనిఫెస్టోను విడుదల చేస్తామని మేనిఫెస్టో కమిటీ సభ్యులు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి కుటుంబ పార్టీల మాదిరిగా నాలుగు గోడల మధ్య మేనిఫెస్టోను రూపొందించబోమని, ప్రజల నుండి నేరుగా అభిప్రాయాలను సేకరించిన తరువాతే ప్రజాకర్షక మేనిఫెస్టోను రూపొందించి విడుదల చేస్తామన్నారు. రైతన్నలారా... పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అతి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేయబోతున్నాం. వ్యవసాయ రంగానికి సంబంధించి ఏ అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలనే అంశంపై నేరుగా రైతుల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నాం మీరేం కోరుకుంటున్నారో మీ అభిప్రాయాల ను చెప్పండి' అంటూ కరీంనగర్ జిల్లా రైతులతో బీజేపీ జిల్లా రైతాంగాన్ని కోరారు. మంగళవారం ఎంపీ కార్యాలయంలో రైతులతో సమావేశమ య్యారు. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ తమ అభిప్రాయాలు వెల్లడించారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం వల్ల వ్యవసాయం చేయడం చాలా ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. కుమార్ మాట్లాడుతూ...ఇప్పటి వరకు యువత, రైతుల అభిప్రాయాలను సేకరించామని, ఈనెల 5లోపు కార్మికులు, మహిళలు సహా అన్నివర్గాల ప్రజల అభిప్రాయాల సేకరణను పూర్తి చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**సూర్య ఎండపల్లి**



మండలం లోని కొత్త పేట గ్రామంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో , ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై మంగళవారం బిఆర్ఎస్ నుండి జీరెడ్డి మహేందర్ రెడ్డి అనుచరులు సుమారుగా 60 మంది వరకు,చేరడం జరిగింది, ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతు, అర్హులకు ప్రభుత్వ పలాలు అందించే విషయంలో పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మూడు నెలల కాలంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ ప్రభుత్వం మనది,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి , రేవంత్ రెడ్డి కి సోనియా గాంధీకి గిఫ్ట్ ఇద్దామని ,మీకు నేను అండగా ఉంటానని ప్రజలు మధ్యలో ఉంటున్న ,అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తానని ,ఆ బాధ్యత నాదే నని హామీ ఇచ్చారు అలాగే, మాజీ మంత్రి ఏనాడైనా మాజీ ముఖ్యమంత్రి దగ్గర రైతుల గురించి నీటి సమస్య గురించి మాట్లాడలేదు అని లక్ష్మణ్ కుమార్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిసిసి కార్యవర్గ సభ్యుడు శైలెందర్ రెడ్డి, గేల్లు శ్రీనివాస్ విజయ్ వడకాపురం రవి మెరుగు మురళి సందీప్,కార్యకర్తలు మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయు స్వామివారిని మంగళ వారం ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకున్నారు లక్ష్మణ్ కుమార్ కు ఆలయ అధికారులు అర్చకులుస్వాగతం పలికి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు వందల సంవత్సరాల క్రితమే సాయుధ పోరాటం చేసి మొగులల సామ్రాజ్యాన్ని జయించి హైదరాబాద్ కోటను ఏలిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న మద్యం బెల్ట్ షాపులను పూర్తి స్థాయిలో నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు దొమ్మటి రాజమల్లు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి గట్టు మధు, మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, పున్నం కొండల్ గౌడ్, పూదరి అనిల్ గౌడ్, బొనగాని ఎల్లయ్య గౌడ్, మ్యాడగొని మొగిళి గౌడ్, తోడేటి శ్రీనివాస్ గౌడ్, పైడిమల్ల శ్రీనివాస్ గౌడ్, ఉయ్యాల రాజ్ గౌడ్, మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, గట్టు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుక్కెడు నీటి కోసం ఎదురు చూపులు

**- గుండే బాదుకున్న స్పందించని కార్యదర్శి**

**సూర్య మల్లాపూర్**



అసలే మండుతున్న ఎండలు అందులోనూ మండలంలోని శివారు గ్రామపంచాయతి అయిన ఓబులాపూర్ తండా కావడంతో పై అధికారులు రారులే అని నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్న కార్యదర్శి పై తండా వాసులు మండిపడ్డారు. గుక్కెడు నీటీ కోసం ఎన్ని నెలలు తమ చుట్టూ తిరగాలని మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఓబులాపూర్ తండా కు చెందిన మహిళా తమకు కనీసం త్రాగు నీరు వస్తలేదని గుండెలు బాదుకుంటు విలపించిన తమకేం పట్టనట్లు వ్యవహరించడం సబబు కాదని తండా వాసులను చిన్నచూపు చూస్తున్నారని ఆందోళనకు దిగారు. గత నెల క్రితం త్రాగు నీటి సమస్య వుంది నీటి సౌకర్యం కల్పించండి అని వేడుకున్నప్పటికీ ఆమే స్పందించలేరు. వేసవిలో దాహం తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది పై అధికారులు స్పందించి తండాలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇది ఇలా వుండగా ఎలక్షన్ కోడ్ లో భాగంగా అధికార, ప్రతిపక్ష పార్టీల ప్లేక్షీలు గోడ వ్రాతలను తొలగించాల్సి వుండగా నేటికి ఓ పార్టీ కి సంబంధించిన ప్లెక్సి తీసివేయుటలో నిర్లక్ష్యం వ్యక్తం చేస్తున్న కార్యదర్శి పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సివుంది.

సూర్య
ప్రతి దినపత్రిక
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 3 ఏప్రిల్ 2024


# శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కోసం ఉద్దేశించిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వేములవాడ డివిజన్ కు సంబంధించి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే పీఓ లు, ఏపీఓలు, ఓపీఓ లకు పోలింగ్ విధులు, నిర్వహణపై ఎన్నికల నిబంధనల మేరకు పకడ్బందీగా శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. సిరిసిల్లలో మొత్తం 1,685 మంది, వేములవాడలో మొత్తం 1050 మంది సిబ్బందికి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 4, 6 వ తేదీల్లో పీఓ లు, ఏపీఓ లకు ఉదయం నుండి సాయంత్రం వరకు, 8 వ తేదీన ఓపీఓ షిఫ్ట్ ల వారీగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొంత మందికి, తిరిగి మధ్యాహ్నం నుండి



సాయంత్రం వరకు కొంత మందికి శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. పోలింగ్ విధులు నిర్వర్తించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తును శిక్షణా కేంద్రాల్లో అందించాలని సూచించారు. శిక్షణ కేంద్రాలకు వచ్చే సిబ్బందికి భోజన సదుపాయం, త్రాగునీటి సదుపాయం కల్పించాలని, కేంద్రాల్లో హెల్త్ క్యాంపులు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పి.గౌతమి, వేములవాడ ఏఆర్ఓ రాజేశ్వర్, చీఫ్ ప్లానింగ్ అధికారి పి.బి.శ్రీనివాస చారి, డీఈఓ రమేష్ కుమార్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్ కుమార్, తహశీల్దార్లు షరీఫ్ మోహినొద్దీన్, మహేష్ కుమార్, నాయబ్ తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిన రైతన్నలకు పరిహారం అందించాలి

**- అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నీరంధక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతన్నలను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు మంగళ వారం జిల్లా అదనపు కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా



బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా కరువు నెలకొన్న గ్రామాలలో నీరందక ఎండిపోయిన పంటల వివరాలను, వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పంటల వివరాలను సంబంధిత అధికారులతో యుద్ధ ప్రాతిపదికన సేకరించి జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని అధికారులను కోరారు. పంట నష్టపో యిన రైతులకు ఎకరానికి 25వేల రూపాయల నష్టపరిహారాన్ని ఇప్పించేలా చర్యలు చేపట్టాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల్లో భాగంగా వరితోపాటు వివిధ పంటలకు మద్దతు ధరతో పాటుగా 500 రూపాయల బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ యాసంగి పంటల నుండి అయినా మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ను కూడా ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న, పట్టణ అధ్యక్షులు జిందం చక్ర పాణి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**-సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్న కేసీఆర్**

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు ఈ నెల ఐదున రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్నారని టిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి వెల్లడించారు. జిల్లాలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించడంతోపాటు కేసీఆర్ సంక్షోభంలో కూరుకుపోయిన నేతన్నల పరిస్థితులపై కూడా సమీక్షించనున్నారని ఆయన వెల్లడించారు.

# ఏప్రిల్ 6న నేతన్నల గర్జనను విజయవంతం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని ప్రభుత్వం నివారించి వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించి నేతన్నలను ఆదుకోవాలని మంగళ వారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం, ఉపాధి, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడంలో భాగంగా వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ప్రతినిధుల సలహాలు, సూచనలు, అందరి ఏకాభిప్రాయంతో ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్ల డంలో భాగంగా రాజకీయ పార్టీలకు అతీతంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ జాయింట్ యాక్షన్ టీం 27 మంది ప్రతినిధులతో ఏర్పాటు చేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్య వేదిక జేఏసీ కమిటీ సమావేశమై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం,ఉపాధి,ఇతర సమస్యలపై చర్చించి



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఉపాధి కల్పించే విధంగా బతుకమ్మ చీరలు,ప్రభుత్వ ఆర్డర్లను వెంటనే అందించి నిరంతరం ఉపాధి కల్పించాలని, పవర్లూమ్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీని అమలు చేయాలని, బతుకమ్మ చీరలు ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాల పెండింగ్ బిల్లులను,పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన యారన్ సబ్సిడీని,త్రిఫ్ట్ పథకం,నేతన్న బీమా తదితర సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి,కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలనే డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి పెద్ద ఎత్తున తీసుకెళ్లడం కోసం ఏప్రిల్ 6 న సిరిసిల్లలో నేతన్నల గర్జన సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమల అనుబంధ సంఘాల ఐక్యవేదిక జాయింట్ యాక్షన్ టీం సభ్యులుగా తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, సిరిసిల్ల టెక్స్ టైల్ జోన్ ప్రెసిడెంట్ మంచె శ్రీనివాస్, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు, గోలి వెంకటరమణ, సిఐటియు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్, ఏఐటియుసి లాల్ బహుట చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పంతం రవి, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు లు కోడం రమణ,పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మండల సత్యం,వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు , ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..**

**- తహశీల్దార్ పుష్ప లత**

**సూర్య బోయినపల్లి**



. బోయినపల్లి మండలం కోరేం లో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ పుష్పలత. అనంతరం ఆమె మాట్లాడు తూ రైతులు ధళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రములలో మాత్రమే వరి ధాన్యం విక్రయించుకోవాలని రైతులను కోరారు.ప్రతి కొనుగోలు కేంద్రములలో చలవ పందిల్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు , త్రాగు నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అలాగే ఈ ఎండాకాలంలో వేడి గాలులు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి రైతు తగు జాగ్రతలు తీసుకొనేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో రైతులు ఉన్నారు

## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష



**సూర్య తంగళ్లపల్లి**

ఇందిరమ్మ కాలనీలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల లో 2024-25 సంవత్సరానికి, టిటి డబ్ల్యూ ఆర్ సైనిక్ స్కూల్ అశోక్ నగర్, జిల్లా వరంగల్ లో ఆరవ తరగతి (సిబి ఎస్ ఇ), ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ప్రవేశం కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష తేదీ 7-4 -2024 ఆదివారం రోజున నిర్వహిస్తున్నారని, ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించబడునని, WWW.tgtwgu-rukul.telangana.gov.in వెబ్సైట్ నుండి విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని కరీంనగర్, వరంగల్ ప్రాంతీయ సమన్వయ అధికారి డిఎస్ వెంకన్న, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శకుంతల ప్రకటనలో తెలిపారు.

## అక్రమ నగదుపై ఆదాయ పన్ను శాఖకు సమాచారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, బంగారు ఇతర విలువైన ఆభరణాలు , విలువైన వస్తువుల నిలువ లేక రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే ఆదాయపన్ను శాఖకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రయోజనం కోసం నిల్వ/ రవాణా/ పంపిణీ చేయబడిన నగదు బంగారు ఆభరణాలు ఇతర విలువైన వస్తువులకు సంబంధించిన సమాచారాన్ని ఎవరైనా కలిగి ఉంటే వెంటనే 18004251788 అనే ఆదాయపు పన్ను శాఖ టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా 040-23426201/23426202 ల్యాండ్ లైన్ నెంబర్ లేదా 091-8688701400 వాట్సాప్ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. cleantelanganaelections@incometax.gov.in అనే మెయిల్ ఐడికి కూడా అక్రమ నగదు నిల్వ లపై సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తన ప్రకటనలో పేర్కొన్నారు .

## పోచేట్టి కూతురి వివాహానికి ఆర్థిక సహాయం

**గంభీరావుపేట/ముస్తాబాద్**



ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మంగళపల్లి మల్లీశ్వరి పోచెట్టి కూతురి వివాహానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డము మధుకర్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రాము,నరేష్, దుసా మహేందర్,రాచమల్లు సుదర్శన్, బండారి కిషన్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ నీటి నిలిపివేతతో.. అన్నదాత అరిగోసా

### -ఎండుతున్న వరి పొలాలు - ఆందోళనలో అన్నదాతలు

### - సాగునీరు అందక వరి పొలాల్లో పశువులను మేపుతున్న రైతులు

### - ఎస్సారెస్పీ నీటిని 15 రోజుల పాటు విడుదల చేయాలని రైతుల విజ్ఞప్తి

**సూర్య, రాయికల్**

ఆరుగాలం కష్టించి పండించిన పంట చేను.. చేతికి వచ్చే సమయాన,సాగునీరు కరువై.. ఎండి పోతు ంటే,అన్నదాతలు అల్లాడుతున్నారు. ఓ పక్క ఎస్సారెస్పీ సాగునీరు నిలిపివేయడంతో, మరో పక్క బావులలో,బోరు మోటర్లలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో సాగునీరు అందక వరి పొలాలు బీటలు వారి పశువులకు మేతగా తయారవుతుంటే అన్నదాతలు అల్లాడు తున్నారు. ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలో జగి త్యాల జిల్లాలోని రాయికల్,సారంగాపూర్, మల్లాపూర్, ఇబ్రహీం పట్నం, కోరుట్ల,మెట్ పల్లి మండలాల నుండి ఎస్సారెస్పీ ఆయకట్టు కింద సాగు చేస్తున్న పంట పొలాలు సాగునీరు లేక ఎండిపో తున్నాయి. ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలో సాగునీటిని మార్చి 25 వరకు వార బందు పద్ధతిలో 7 దఫాలుగా విడుదల చేశారు. కానీ రాయికల్, సారంగాపూర్, మల్లాపూర్ తదితర మండలాలలో రైతులు పంటలను కాస్త ఆలస్యంగా వేయడంతో ప్రస్తుతం వరి పంట పొట్ట కచ్చి ఈనే దశలో,చేతికొచ్చే సమ యంలో సాగునీరు అందక ఎండిపోతు న్నాయి. దీంతో కొందరు రైతులు ఏమి చేయాలో తెలియక పశు వులకు మేతగా మేపుతున్నారు. రాయికల్ మండలంలో 32 గ్రామాలు ఉండగా ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు గ్రామాలలో ఎస్సారెస్పీ



కాలువలు పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయి చివరి గ్రామాలకు అందకపోవడంతో రైతులు అరి గోస పడుతున్నారు. అలాగే ఓ పక్క ఎండ తీవ్రత పెరిగిపోవడంతో చెరువులు ఎండిపోయి, వ్యవసాయ బావులు,బోరు మోటర్లలో భూగర్భ జలాలు అడుగంటిపోయి,అన్నదాత అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నాడు. రైతులు వేల రూపాయలు ఖర్చుపెట్టి, ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికొచ్చే సమయాన సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సాగునీరు అందక పశువులు మేపుతున్న రైతులు**

రాయికల్ మండలం లోని చింతలూరు గ్రామంలో ఓ రైతు సాగునీరు అందకపో వడంతో,తాను ఆరుగాలం కష్టించి పండించిన వరి పంట పశువులకు మేతగా వేశాడు. వేల రూపాయలు ఖర్చుపెట్టి ఎండనగా వానక రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన వరి పంట చేతికొచ్చే సమయాన ఎస్సారెస్పీ నీరు నిలిచిపో వడం చెరువులు ఎండిపోయి సేద బావులలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో,ఏమి చేయాలో తెలియక పశువులను మేపుకుం టున్నానని రైతు కన్నీటి పర్యంతమయ్యాడు.ఇలా ఈ ఒక్క రైతు పరిస్థితే కాకుండా, ఎస్సారెఎస్పి నీరు అందని చివరి ఆయకట్టు గ్రామాల ప్రతి రైతు గుండె కోత.

**అధికారుల ప్రచార లోపం.. రైతన్నలకు శాపం.**

వేసవికాలంలో ఎస్సారెస్పీ నీటి విడుదలకు అనుగుణంగా రైతులను అవగాహన కల్పించా ల్సిన అటు వ్యవసాయ అధికారులు ఎస్సారెస్పీ అధికారులు ప్రచారంలోపం రైతన్న పాలిట శాపంగా మారింది. రైతులను ఎస్సారెస్పీ నీటి సరఫరాకు అనుగుణంగా పంటల సాగు పట్ల అవగాహన కల్పించాల్సిన వస అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతోనే పంటలు ఆలస్యం కావడం అలాగే ఎస్సారెస్పీ



అధికారులు సైతం పంటలు చేతికొచ్చే సమయాన నీటిని నిలిపివేయడం రైతుల యొక్క బాధలను ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకపోవడంతోనే సమస్య ఉత్పన్న మవు తుందని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,జిల్లా మంత్రి స్పందించి ఎస్సారెస్పీ నీటిని మరో 15 రోజులపాటు విడుదల చేస్తే,చేతికొచ్చే పంటలు అన్నదాతలకు అందుతాయని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి చెరువులను నింపితే పశువులకు త్రాగునీ టికి, రైతులకు సాగునీటికి ఉపయోగపడతాయని రైతులు ఎదురుచూస్తున్నారు.

**చివరి ఆయకట్టులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి.**

**అంజిత్ పటేల్,చింతలూరు,రైతు, సింగిల్ విండో డైరెక్టర్)**



ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి గ్రామాలకు సాగు నీరు అందకపోవడంతో వరి పంటలు ఎండిపో తున్నా యి. చేతికొచ్చే సమయంలో సాగునీరు లేకపోవ డంతో ఏమి చేయాలో తెలియక పశు వులకు మేతగా మేపుతున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ నీటిని మరికొన్ని రోజులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

# సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

**సూర్య మంథని**

జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర పై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికా రులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మంథని మండలంలో పర్యటించి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ యాసంగి 2023-24 సీజన్ కు సంబంధించి మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడలు, రాళ్లు లేకుండా శుభ్రపరచాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్ ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలని , ఆధార్ కార్డు , పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు.కోనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరి చూసుకొని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ మంథని ఎం.ఎల్.ఎస్ పాయింట్ ను సందర్శించి, రేషన్ షాపులకు పంపిణీ చేయాల్సిన రైస్ నిలువలు,వాటి రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, గోదాం నిర్వహణకు సంబంధించి మరమ్మత్తులు, జాగ్రత్తలు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఎమ్.శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి

### - బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### - తీగలగుట్టపల్లి బస్తీ దవాఖాన సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులకు సూచించారు. ఎవరైనా వడదెబ్బ బారిన పడితే వెంటనే హాస్పిటల్‌కు తరలించి వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. మంగ ళవారం కరీంనగర్ రూరల్ మండ లం తీగలగుట్టపల్లిలోని బస్తీ దవా ఖానను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడికి వైద్య సేవల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. మందు లు ఇస్తున్నారా.. పోషకాహారం పై అవగాహన కల్పిసు న్నారా.. అని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబా టులో ఉంచాలని సూచించారు. డాక్టర్ రూమ్, ల్యాబ్, వివిధ వార్డులను పరిశీలించారు. రోజు పేషెంట్లు





ఎంతమంది వస్తారు.. వారికి అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందినీ వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నా యని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య పరీక్షల రిపోర్టుకు అవసరమైన ప్రింటర్, కంప్యూటర్ ను అందిస్తానని, ఈ మేరకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్యాధికారినీ ఆదేశించారు. వీటిని త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్య సేవలు అందించడంలో సిబ్బంది ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరిం చవద్దని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు హాస్పిటల్ వచ్చే వారికి అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ వైద్యాధికారి జువేరియా, పీఓ ఎం హెచ్ ఎన్ సన జువేరియా, వైద్యాధికారులు లావణ్య, సాహితీ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కమీషనరేట్ లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సేవలు ప్రారంభం

### - సైబర్ నేరాలను అరికట్టుటకు సైబర్ వారియర్స్ టీం ఏర్పాటు

### - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రోజు రోజుకీ సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో వాటికి అడ్డుకట్ట వేసి, నియంత్రించుటకు గాను రాష్ట్ర పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా , తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, కమీషనరేట్లయందు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఇటీవల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కమిషనరేట్ కి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను కేటాయించగా, కరీం నగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశామని , మంగళవారం నుండి పూర్తి స్థాయిలో (సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్) సేవలు అందుబాటులోకి వచ్చాయని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్. హెచ్. ఓ. గా ఏసీపీ నర్సింహారెడ్డి ని నియమిం చామన్నారు. భాదితులు నేరుగా వచ్చి వారి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. సైబర్ నేరగాళ్లు ఎప్పటి కప్పుడు నేరం చేసే విధానాన్ని మార్చుతూ , ఖాతాల్లో గల డబ్బు దోచుకుంటారని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు ఫోన్ల ద్వారా వ్యక్తిగత పాస్ వర్డ్ , ఓటీపీ లు అందించడం , ప్రలో భాలకు గురిచేసే లింక్ లను క్లిక్ చేయడం వంటి విషయాల్లో ఎప్పటికప్పుడు చాలా అప్రమత్తంగా వుంటూ సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా జాగ్రత్తలు వహించా లన్నారు. సైబర్ క్రైమ్ గురైన భాదితులు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ అయిన 1930 కి కూడా కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

**-సైబర్ వారియర్స్ టీం ఏర్పాటు**

కమీషనరేట్ వ్యాప్తంగా ఉత్పన్నమయ్యే సైబర్ నేరాలను పోలీస్ స్టేషన్ల వారీగా ఎక్కడికక్కడ అరికట్టి నియంత్రిం చేందుకు గాను సైబర్ వారియర్స్ టీం ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్ కు టెక్నాలజీ పై అవగాహన వున్న సిబ్బందిని గుర్తించి వారిని సైబర్ వారియర్‌గా నియమించామన్నారు. క్షేత్ర స్థాయిలో భాదితులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందించేం దుకుగాను వీరిని ఏర్పాటు చేశామన్నారు. సైబర్ కేసుల్లో ఆధారాలు సేకరించి, నేరస్థులను పట్టుకోవడం, వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకుని భాదితులకు న్యాయం జరి గేలా చూడడం వీరి ముఖ్య విధిగా ఉంటుందన్నారు.



# కెకె మహేందర్ రెడ్డి చేసిన ఆరోపణలపై చర్చకు, విచారణకు సిద్ధమా జె.ప్రవీణ్

**సూర్య తంగళ్లపల్లి**

జిల్లెళ్ళ గ్రామంలోని కాల్వలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ అధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భ ంగా మండల అధ్యక్షుడు జే ప్రవీణ్ మాట్లా డుతూ సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్,సిరిసిల్ల ఏమ్మెల్యే కేటీఆర్ మధ్య కాల్వల నిర్మాణంలో ఏర్పడిన బేధాభి ప్రాయలు రైతుల పాలిట శాపంగా మారినయని,కేటీఆర్ కంపెనీ కేవలం కమిషన్ల కోసం కక్కుర్తి పడి,9 వ ప్యాకేజి పక్కనపెట్టి, 11 ప్యాకేజీ ద్వారా కూడా పనులు పూర్తి చేయలేదనీ, కేటీఆర్ మండలంలో ఏ ఒక్క గ్రామం లో కాల్వల ను పూర్తి చేయలేదు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మి పార్టీలోకి వస్తున్నారు..మీలాగా ఫోన్లు టాపింగ్ చేసి బెదిరింపులు గురిచేయలేదు.మీ స్వంత పార్టీ నేతలను నమ్మక ఫోన్లు ట్యాపింగ్ చేసిన మీరు మా పార్టీ గురించి మాట్లాడడం



విడ్డూరం,బీఆర్ఎస్ నేతలవి అతీగతీ లేని మాటలు.. అందుకే ప్రజలు తిరస్కరించి పక్కకు జరిపిర్రు,పదవి ఉన్న లేకున్నా ప్రజల్లో ఉంటు ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి.కేకే మహేందర్ రెడ్డిని మరోసారి అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు. హరీష్ రావు, కెటిఆర్ రైతుల మధ్య నీళ్ళ పంచాయతీ పెట్టారు. రైతుల కోసమంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి లక్షల కోట్లు దోచుకున్నాది మీరు, మేడిగడ్డ కుంగిపోయి కూలిపోయే పరిస్థితికి వచ్చిందంటే మీ పనిత నానికి నిదర్శనం.రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే,చేసిన తప్పు,జరిగిన నష్టం తెలిపి వారికి క్షమాపణ చెప్పాలి.సమస్యలను పరిష్కరించడం తెలియదు కానీ ఆరోపణలు చేస్తారా,ఏ పార్టీ నుండి ఏ పార్టీలోకి వచ్చారో తెలుసు.. మీ బండారం బయట పెడితే తలలు ఎక్కడ పెట్టుకుంటరో చూస్కోండి.ఏ ఒక్క రోజు కూడా రైతులను పరామర్శించని మీరు ఇప్పుడు దొంగ ఏడ్పులు ఏడుస్తున్నారు,అభివృద్ధి మాటున కోట్ల దోపిడీ..ఇసుకను హైదరాబాద్ తరలించి వేల కోట్ల రూపాయలు,బతుకమ్మ చిరాల మీద వందల కోట్లు దోపిడీ చేసిన మీరు మమ్మల్ని విమర్శించే అర్హత లేదు.ఈ కార్యక్రమంలో చిన్న లింగాపూర్ ఎంపీటీసీ బైర్నేని రాము,మండల కాంగ్రెస్ నాయ కులు కటకం రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు, జిల్లెళ్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం జరభద్రం

**సూర్య మల్లాపూర్**



మల్లాపూర్ మండలం నిప్పుల కుంపటిని తలపిస్తు న్నది. రోజురోజుకి ఎండ తీవ్రత పెరుగుతుం డటంతో ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మండల వైద్యాధికారిని వాహిని మాట్లా డుతూ.. వేసవి కాలం దృష్ట్యా మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎండలో బయ టకు వెళ్ళి వచ్చిన వెంటనే చల్లని నీరు, చల్లని పదా ర్థాలు తీసుకోకుడదని వెంటనే స్నానం చేయద్దు అని అన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లోద్దని ఎక్కువ మోతాదులో నీరు త్రాగాలని జాగ్రత్తలు పాటిస్తూ భద్రంగా ఉండాలని కోరారు. యువత మండుటెండలో క్రీడలాడుతూ ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. వడదెబ్బతో అస్వస్థతకు గురైనట్లైతే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని అన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలు ఘనం గా జరిగాయి.ఈ సందర్భ ంగా విగ్రహానికి పూలమాలలు వేసి, మౌనం పాటించి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గోల్కొండ కోట జయించి,బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించిన తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్,గ్రామ నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, సామల్ల వేణు,ఆదిరెడ్డి,మహిపతి రెడ్డి,కంటే విష్ణు, కొల్లూరు వేణు,గౌడ సంఘ సభ్యులు,నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లోని గీతా భవన్ చౌరస్తా లో బహుజన చక్రవర్తి శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ హాజరై సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నేతలు సర్దార్ పాపన్న చిత్ర పటానికి పూలమల వేసి ఘనంగా నివాళులు అర్పించినాము. అనంతరం మాట్లా డుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 10 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోటకు రాజు అయిన మొదటి చక్రవర్తి ఆయన చేసిన సంస్కరణలు బహుజనుల కోసం ఎంతో ఉపయోగపడుతున్నాయి.అంతే కాక సర్వైపేట లో ఉన్న అతని స్థావరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషితో టూరిజం ప్లేస్ చేసుటకు కృషి చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాల్లపల్లి హరికుమర్ గౌడ్,జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న గౌడ్, జిల్లా సర్పంచ్ల పోరం మాజీ అధ్యక్షులు అంతటి అన్నయ్య ,జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు, బుర్ర ముత్తయ్య గౌడ్,జిల్లా గౌడ సంఘం నాయకులు దూలం అంజన్న గౌడ్, కౌన్సిలర్ పేరుమండ్ల గంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్లు బొమ్మ ఈశ్వర్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, పురుషోత్తం సుగునకర్ గౌడ్,మహేందర్ గౌడ్,నాగుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ రైతు దీక్షలో పాల్గొన్న లక్ష్మణ్ యాదవ్

**సూర్య-**

**గోదావరిఖని:**



బీజేపీ ఎంపీ బండి సంజయ్ మంగళవారం కరీంనగర్ నగరంలో చేపట్టిన "రైతు దీక్ష" లో పెద్దపల్లి పార్లమెంట్ కో-కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. తెలంగాణ లో అధికారంలోకి రావడం కోసం ప్రజలను మోసం చేస్తూ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజునే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తానన, రైతులందరికీ రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని, కౌలు రైతులందరికీ కూడా రూ.12 వేల రూపాయలు ఇస్తానని, రైతు బీమా కూడా ఇవ్వకుండా రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని లక్ష్మణ్ యాదవ్ ప్రజలను కోరారు. పంట నష్టపోయిన రైతులకు పంట నష్టం ఎకరాకు రూ.25000 ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం ప్రకటించిన తెలంగాణ హిందూ టైగర్ భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ బిజెపి ఎంపీ బండి సంజయ్ అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ రైతుదీక్షలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, దళిత మోర్చ పార్లమెంట్ కో కన్వీనర్ ఈర్ల శంకర్, సుల్తానాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, జిల్లా నాయకులు బొట్టు శేకర్, బిజెపి నాయకులు శ్రావణ్, మని, సోషల్ మీడియా కన్వీనర్, పట్టణ కార్యదర్శి పోచంపల్లి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలు



**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రం లో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్ తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ 16వ శతాబ్దం నాటి బాహుబలి విప్లవ యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అని అన్నారు. 400 ఏళ్లు దాటినా ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగుల శ్రీనివాస్ గౌడ్ ,కోశాధికారి మెరుపుల గంగాధర్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగుల సాంబయ్య గౌడ్, సంఘం నాయకులు నల్లగొండ వేణుగోపాల్ గౌడ్ చింతల కోటి శ్రీనివాస్ గౌడ్. నల్లగొండ శ్రీనివాస్ గౌడ్ అనిల్ కుమార్ గౌడ్, మెరుపుల అంజయ్య గౌడ్, జలంధర్ గౌడ్ బత్తిని హరీష్ గౌడ్, బత్తిని కమలాక ర్ గౌడ్, బత్తినిఅనిల్ గౌడ్, గోనెల రాజేశం గౌడ్ , పెరుమాండ్ల నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి 2024-25 బొగ్గు టార్గెట్ 72 మిలియన్ టన్నులు

**- ఓసీపీ ల ద్వారా 65.90 మిలియన్ టన్నులు - అండర్ గ్రౌండ్ ద్వారా 6.10 మిలియన్ టన్నులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో 2024-25 వ ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ 01వ తేదీ నుంచి మార్చి 31 వ తేదీ వరకు 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని యాజమాన్యం నిర్దేశించింది. సింగరేణి లో ఓసీపీలు,అండర్ గ్రౌండ్ లు ఉన్నాయి. అడ్రియాల ఏరియా ద్వారా 52 లక్షల టన్నులు, బెల్లంపల్లి ఏరియా ద్వారా 38.50 లక్షల టన్నులు, మందమర్రి ఏరియా ద్వారా 34.60 లక్షల టన్నులు, శ్రీరాంపూర్ ఏరియా ద్వారా 63.10 లక్షల టన్నులు, భూపాలపల్లి ఏరియా ద్వారా 49.60 లక్షల టన్నులు, కొత్తగూడెం ఏరియా ద్వారా 149.50 లక్షల టన్నులు, ఇల్లందు ఏరియా ద్వారా 41.30 లక్షల టన్నులు, మణుగూరు ఏరియా ద్వారా 127.60 లక్షల టన్నులు, ఆర్జీ-1 ఏరియా ద్వారా 49.40 లక్షల టన్నులు, ఆర్జీ-2 ఏరియా ద్వారా 98.70 లక్షల టన్నులు, ఆర్జీ-3 ఏరియా ద్వారా 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను కేటాయించారు.

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాదించాలి

-సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్

ప్రతి ఉద్యోగి రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని, ఉత్సాహంగా పని చేయాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎన్.వి.కె.శ్రీనివాస్, డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వర్ రెడ్డి లు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌లో చేరిన యువ న్యాయవాది శివకృష్ణ



**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ న్యాయవాది ఆవుల శివకృష్ణ మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ కు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, ధన్నాయక్ దామోదర్ రావు, న్యాయవాదులు వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, దూడం ఆంజనేయులు, సామల రాజేంద్రప్రసాద్, వడ్లకొండ రవి కిరణ్, మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయ రమణారావును కలిసిన న్యాయవాదులు

**సూర్య - సుల్తానాబాద్**



ఇటీవల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కావడంతో అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీరాములు సుల్తానాబాద్ కోర్టు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, దూడం ఆంజనేయులు, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, వడ్లకొండ రవి కిరణ్, మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వెంటనే ఇఎస్ఐ కార్డులు ఇవ్వాలి

**– ఇ. ఎస్. ఐ రీజినల్ డైరెక్టర్, సింగరేణి జిఎం (పర్సనల్) సిఐటియు వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ వెంటనే ఇఎస్ఐ కార్డులు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్ సి కె ఎస్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇఎస్ఐ రీజినల్ డైరెక్టర్ టి. రేణుకా ప్రసాద్ మరియు సింగరేణి జిఎం (పర్సనల్) బి. హన్మంతరావు లకు వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ కల్పించేందుకు 2022లోనే సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని, ఈ మేరకు సెంట్రల్ లేబర్ అధికారుల వద్ద ఒప్పందం కూడా చేసిందని, కానీ నేటికీ ఈఎస్ఐ అమలుకు నోచుకోలేదని తెలిపారు. సిఐటియు చొరవతో ఇఎస్ఐ బోర్డు సైతం సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇఎస్ఐ సౌకర్యాన్ని కల్పించేందుకు అంగీకారం తెలిపిందని, ఈ మేరకు ఇఎస్ఐ నుండి ఇద్దరు అధికారులు 2024 జనవరి 11 , 12 తేదీల్లో సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి సమాచారాన్ని సేకరించారని తెలిపారు. సింగరేణి అధికారులతో చర్చించారని, కాంట్రాక్టు కార్మికు లను కూడా కలిసి మాట్లాడటం జరిగిందని అన్నారు. కానీ నేటి వరకు కాంట్రాక్టు కార్మికు లకు ఇఎస్ఐ కార్డులు ఇవ్వలేదని, కార్డుల ప్రక్రియ సైతం ప్రారంభం కాలేదని, ఇఎస్ఐ అధికారులను కలిసినప్పుడు సింగరేణి నుంచి మరి కొంత సమాచారం అడిగామని ఆ సమాచారం నేటికీ మాకు చేరలేదని, ఆ సమాచారం వచ్చిన వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభిస్తామని ఈఎస్ఐ అధికారులు చెప్తున్నారని తెలిపారు. ఈఎస్ఐ అధికారులు సమాచారం అడిగి మూడు నెలలు కావస్తున్నప్పటికీ సమాచారాన్ని పంపించడంలో సింగరేణి యాజమాన్యం నుంచి ఆలస్యం జరుగుతుందని, తక్షణం జాప్యం లేకుండా ఇఎస్ఐ అడిగిన సమాచారాన్ని వాళ్లకు అందించి ఇఎస్ఐ కార్డులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్ ( పర్సనల్) బి. హనుమంతరావు ని కోరడం జరిగింది. దీనిపై స్పందించిన జిఎం బి.హనుమంతరావు తక్షణం సమాచారాన్ని ఈఎస్ఐ అధికారులకు పంపించి వీలైనంత త్వరగా ఈఎస్ఐ కార్డులను కార్మికులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.



# అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తే దేశం రావణ కాష్టమే.

**– జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ మాదాసి సతీష్.**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, అదే జరుగుతే దేశం ఒక రావణ కాష్టంగా మారుతుందని జాతీయ మాల మహానాడు పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మాదాసి సతీష్ పేర్కొన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాలను జాతీయ మాల మహానాడు సభ్యులు తో కలిసి, జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ మాదాసి సతీష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మనిషిని, మనిషిగా చూడకుండా మతం గా చూస్తూ దేశ రక్షణ కవచమైన రాజ్యాంగంపై గౌరవం లేకుండా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తా అన్న మాటలకు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఏప్రిల్ రెండు నుంచి 8 వరకు రాజ్యాంగ రక్షణ యాత్ర నిర్వహిస్తామన్నారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి ఈనెల 5 న యాత్ర చేరుకుంటుందని మాల మహానాడు సభ్యులు బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని రాజ్యాంగ రక్షణ యాత్ర విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండలాధ్యక్షుడు కాసర్ల సాంబశివరావు, గీస రాజు, చీదురు నరేందర్, చెవుల రాయమల్లు, మాదాసి చందు, బందెల శ్రీను, మొగిలి రాజయ్య, మాల మహానాడు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో మీడియా పాత్ర అనిర్వచనీయం

**– ప్రజా సమస్యలపై నిరంతరం పోరాట శ్రామికులు జర్నలిస్టులు**

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

**సూర్య, రాయికల్**

ప్రజా సమస్యల పోరాటంలో అలుపెరుగని శ్రామికులు జర్నలిస్టులని, సమాజ సేవలో మీడియా పాత్ర అనిర్వచనియమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కమిటీ సభ్యులను ఆమె ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ,ప్రజా సమస్యలపై నిరంతరం తమ కలంతో గన్ను లాగా ఎక్కుపెట్టి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏకైక కలం వీరులు జర్నలిస్టులని,వారి సేవలు అభినంద నీయం అన్నారు.కరోనా కష్టకాలంలోనూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి,ప్రజా శ్రేయస్సు కోసం అధికారులను,ప్రభుత్వాన్ని అప్రమత్త చేస్తూ పోరాడిన యోధులు జర్నలిస్టులను ఆమె అన్నారు. పార్టీలకతీతంగా పాత్రికేయులు, నాయకులు పరస్పర సహకారంతో నడిచినప్పుడే సమాజ శ్రేయస్సు కలుగుతుందని ఆమె అన్నారు. మండల పాత్రికేయుల సహకారం తమపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎంపీ ధర్మపురి అరవిందు దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, సాంస్కృతిక కార్యదర్శి ఏద్దండి ముత్యపు రాజు రెడ్డి,నిజనిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య, రసూల్,శ్యాంసుందర్, పాత్రికేయులు లింబాద్రిగౌడ్, ప్రవీణ్, జితేందర్, మహేష్, పాత్రికేయ జేఏసీ నాయకులు,అలాగే రాయికల్ పట్టణ బిజెపి అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,పట్టణ ప్రధాన కార్యదర్శి కుంభోజురవి,ఉపాధ్యక్షులు కునారపు భూమేష్,కడార్ల శ్రీనివాస్,మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు తోపారపు ఆశన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు తోగిటి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు కుర్మా మల్లారెడ్డి,పట్టణ కార్యదర్శి సామర్ల సతీష్,ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి సింగని సతీష్,బూత్ అధ్యక్షులు రవి, సుధాకర్,గోపి,సుమన్ మరియు పట్టణ పదాధికారులు మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





# రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**– జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**

**సూర్య, ఓదెల**

రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఓదెల మండలంలోని రేషన్ దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. రేషన్ షాప్ నంబర్ 20ని తనిఖీ చేసినప్పుడు 4.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వలలో తేడా ఉన్నట్టు గుర్తించి , ఈ రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలించినట్టుగా భావించి తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం కేసు రిజిస్టర్ చేసి కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మాట్లాడుతూ ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.



# రిటైర్డ్ సైనికుడికి ఘన స్వాగతం పలికిన మండల ప్రజలు

**సూర్య, చొప్పదండి**

దేశ సేవలో అంకితమై 25 సంవత్సరాల పాటు వివిధ హెూదాలో సైనికుడి గా సేవలండించి స్వగ్రామం వచ్చిన అడ్డగుంట మల్లయ్య కు చొప్పదండి మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన అడ్డగుంట మల్లయ్య 1999 లో ఆర్మీ లో చేరారు.మొట్ట మొదటి జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ గా ఆర్మీ సిగ్నల్ కార్ప్స్ లో సేవ చేసి తన స్వగ్రామం చేరుకోవడం తో దేశ రక్షకుడికి చొప్పదండి మండలం వందల మంది ప్రజలు సైనికుని ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో జైయహెూ జనతా జవాన్ ఫౌండేషన్ సైనికులు,ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ అధ్యక్షులు బి. మోహన్, రాజి రెడ్డి, శంకర్ రావ్, శ్రీనివాస్, పైడి మహేష్, జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వెదురుగట్ట మాజీ సర్పంచ్ పతంగి,ప్రభాకర్ ప్రజలు పాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఉపాధ్యక్షులు జువ్వాడి మధుసూదన్ రావు మృతి సమాజానికి,ట్రస్టుకు తీరని లోటు

**– ట్రస్టు చైర్మన్,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న స్వాతంత్ర సమరయోధుడు జువ్వాడి మధుసూదన్ రావు మృతి ట్రస్టుకు సమాజానికి తీరని లోటని ట్రస్ట్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు.గత ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన మధుసూదన్ రావు సంతాప సభ మంగళవారం కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు మానసిక వికలాంగుల పాఠశాలలో జరిగింది.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ పాలకులన నుండి దేశానికి విముక్తి కలగాలని నాడు జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో మధుసూదన్ రావు పాల్గొన్నాడని,ధైర్యశాలి,ముక్కుసూటిగా మాట్లాడే మనస్తత్వం గల మృదు స్వభావి అని,మానసికంగా అంగవైకల్యం కలిగిన పిల్లల కోసం అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు కలిసి స్థాపించిన ట్రస్టు కు వివిధ హెూదాల్లో పనిచేశారని, ప్రస్తుతం ఉపాధ్యక్షులు గా కూడా కొనసాగుతున్నారని ఆయన మృతి చాలా బాధాకరమని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు.ట్రస్ట్ కోశాధికారి గుర్రం కొమురెల్లా రెడ్డి మాట్లాడుతూ 93 సంవత్సరాల వయస్సు గల మధుసూదన్ రావు మేనేజింగ్ ట్రస్టీ గా పాఠశాలకు అనేక సేవాలందించారని,ఆయన గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఇంటివద్దే ఉంటూ ఆదివారం మృతి చెందడం చాలా బాధాకరమని, ఆయన భార్య కూడా అస్వస్థతో ఉన్నారని,ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారనివారు అమెరికాలో ఉన్నారని ,ఆయన మృతికి సంతాపంగా బుధవారం మానసిక వికలాంగుల పాఠశాలకు సెలవు ప్రకటించామని కొమురెల్లా తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు సముద్రాల జనార్దన్ రావు,పాఠశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి బాలరాజు,ప్రిన్సిపాల్ సతీష్,ఉపాధ్యాయులు రమేష్ తో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

